ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
సోమవారం | 30 జూన్, 2025 | పేజీలు :06

## దివ్యాంగ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు





వివరాలు మెయిన్‌లో...

## ఆడబిడ్డల సంక్షేమమే

# ప్రభుత్వ ధ్యేయం

### సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్






2 లో

# రమేష్ రాథోడ్ వర్ధంతి

నివాళులర్పించిన బిజెఎల్‌పి నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి




**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :**మాజీ ఎంపీ,ఎమ్మెల్యే స్వర్గీయ రమేష్ రాథోడ్ వర్ధంతి సందర్భంగా ఉట్నూర్ లో వారి విగ్రహ ఆవిష్కరణ చేసి,వారి స్మారకంగా ఏర్పాటు చేసిన స్మృతి వనంని ప్రారంభించిన బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రమేష్ రాథోడ్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు ఎనలేని సేవలు చేశారని గుర్తు చేశారు.అనంతరం వారి విగ్రహానికి పూల మాల వేసి తరువాయి 2లో

## సీతక్కకు స్వాగతం పలికిన భూపతిరెడ్డి

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:**రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డికి జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్కకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇందల్వాయి టోల్‌గేటు వద్ద స్వాగతం పలికి సన్మానించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, టీపీసీసీ డెలిగేట్ నిర్మల్ జిల్లా పరిశీలకుడు శేఖర్‌గౌడ్, రవి, సాయిరెడ్డి, కాంగ్రెస్ అధ్యక్షులు పోలసాని శ్రీనివాస్, మాజీ ఐసీడీసీయంయస్ చైర్మన్ మునిపల్లి సాయిరెడ్డి, వివిధ గ్రామశాఖల అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## నిర్మల్ అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో డిఇఒ రామారావు ఆటవిడుపు..

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :**నిర్మల్ జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు ఆదివారం రోజు నిర్మల్‌లోని కురన్నపేటలో ఉన్న అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించారు.ఈ సందర్భంగా డీఈఓ రామారావు విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటించారు. పాఠశాలలో తరగతులు ఎలా జరుగుతున్నాయి. చదువు ఎలా ఉంద నే విసయాలపై విద్యార్థుల నుండి అడిగి తెలుసుకున్నారు. ఆదివారం ఆటవిడుపు కావడంతో విద్యార్థులతో కలిసి వాలీ బాల్ ఆట ఆడారు. ఆదేవిధంగా, విద్యార్థుల కో సం తయారు చేస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులు చక్కగా చదువుకోవాలని, పోషక విలువలతో కూడిన భోజనం చేయాలని, అందరూ కలిసిమెలసి ఆటలు ఆడాలని వారికి సూచించారు. అంతేకాకుండా, పరిశుభ్రతను పాటించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వారికి హితవు పలికారు. ఈ కార్యక్రమంలో డ్యూటీ టీచర్ రవి, వంట సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.





# నిర్మల్‌లో కాంగ్రెస్ జోష్.. బిజెపిలో అసంతృప్తి



**ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి :** నిర్మల్ నియోజకవర్గంలో ప్రస్తుతం రాజకీయ వాతావరణం వేడెక్కింది.అధికార కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో జోష్ ఉంటే,బీజేపీలో మాత్రం తీవ్ర అసంతృప్తి రాజుకుంది.దీనికి ప్రధాన కారణం కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం,రేషన్ కార్డులు,రైతుబంధు పథకాలు.ఇవి కాంగ్రెస్ కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపగా,బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పట్ల సొంత పార్టీ కార్యకర్తల్లోనే తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది.స్థానిక అధికారులు కూడా కాంగ్రెస్ కార్యకర్తల మాటే వింటున్నారని,తమను పట్టించుకోవడం లేదని బీజేపీ కార్యకర్తల వాపోతున్నారు.ఇంత జరుగుతున్నా ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి తమ గోడను పట్టించుకోవడం లేదని తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.మరోవైపు,ఇన్‌చార్జ్ మంత్రి సీతక్కను తొలగించి,ఒక సామాజిక వర్గానికి చెందిన మంత్రిని ఇన్‌చార్జ్‌గా నియమించడం వల్ల డీసీసీ అధ్యక్షుడికి మద్దతు లభిస్తుందని,దీంతో కాంగ్రెస్ మరింత బలపడుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు.మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డికి మధ్య మంచి స్నేహబంధం ఉండటంతో రెండు వర్గాలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ శ్రేణులు విశ్వసిస్తున్నాయి.కాంగ్రెస్ పార్టీపై అసంతృప్తి ఉన్నప్పటికి పథకాలు ప్రారంభించడం,కార్యకర్తలకే ఇందిరమ్మ లు కేటాయించడం,కార్యకర్తలలో జోష్ కొనసాగుతుంది.రెండు వర్గాలలో అసంతృప్తి ఉన్న స్థానిక ఎన్నికల్లో గెలవడానికి కలిసి పని చేస్తారని ప్రచారం కూడా లేకపోలేదు..

### ఏలేటిపై అసంతృప్తికి కారణాలు.. అందుబాటులో లేకపోవడం..

ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సమయానికి అందుబాటులో ఉండటం లేదని బీజేపీ కార్యకర్తలు ఆరోపిస్తున్నారు.బీజేపీ కార్యకర్తలకు,సీనియర్ నాయకులకు సరైన గుర్తింపు లభించడం లేదని,వారిని పట్టించుకోవడం లేదని అసంతృప్తి వ్యక్తమవుతోంది.మండలాలకు చెందిన అధికారులు,పంచాయతీ కార్యదర్శులు కూడా తమను పట్టించుకోవడం లేదని,కాంగ్రెస్ కార్యకర్తలు చెప్పిందే వేదాంతంగా వ్యవహరిస్తున్నారని బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బీజేపీ కార్యకర్తలకు ఇందిరమ్మ ఇళ్లు ఇప్పించలేకపోవడం కార్యకర్తల్లో తీవ్ర ఆగ్రహాన్ని నింపుతోంది.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ ఎలా గెలుస్తుందని,ఇందిరమ్మ ఇళ్ల పేరుతో కాంగ్రెస్ ఓట్లు అడిగితే బీజేపీ ఏం చెప్పి ఓట్లు అడుగుతుందని వారు ప్రశ్నింస్తున్నారు. మహేశ్వర్ రెడ్డి వద్ద కొందరు సీనియర్లు కార్యకర్తలను పటించుకోకపోవడం, గతంలో పీఏగా పనిచేసిన ఓ సీనియర్ నాయకుడి తీరు కారణంగా బీజేపీ కార్యకర్తలు మహేశ్వర్ రెడ్డికి దూరమవుతున్నారని చెబుతున్నారు. ఎన్నికలలో పనిచేసిన కార్యకర్తలను గుర్తించడం లేదని కొందరు సీనియర్ నాయకులు కూడా ఏలేటి మహేశ్వర్ రెడ్డికి వ్యతిరేకంగా ఉన్నారని తెలస్తోంది.స్థానిక ఎన్నికలు దగ్గర పడుతుండటంతో మహేశ్వర్ రెడ్డి నాయకులకు ఫోన్ చేసి పిలుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


### స్థానిక ఎన్నికలలో ఏలేటికి ఎదురుదెబ్బ తప్పదా..?

ఇంత జరుగుతున్నా కార్యకర్తల సమస్యలను పట్టించుకోకపోవడం వల్ల ఏలేటి మహేశ్వర్ రెడ్డికి స్థానిక ఎన్నికలలో ఎదురుదెబ్బ తగలడం ఖాయం అని కార్యకర్తలు చెప్పుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీపై ఎంత వ్యతిరేకత ఉన్నప్పటికీ,ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభం పట్ల కార్యకర్తలు కొంత సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ తమ కార్యకర్తల కోరిక మేరకు ఇళ్లు ఇప్పించుకొని స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపు దిశగా ప్రయత్నిస్తున్నప్పుడు,బీజేపీ నాయకత్వం కార్యకర్తల పట్ల సరైన నిర్ణయం తీసుకోకపోవడం పార్టీకి పెద్ద మైనస్ పాయింట్గా మారింది.ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే ఏలేటి మహేశ్వర్ రెడ్డికి ఎదురుదెబ్బ తప్పదని పలువురు అంటున్నారు.బిజెపి సీనియర్లే మహేశ్వర్ రెడ్డి, ఓటమికి కారణమవుతారా అనే ప్రశ్న తలెత్తుతోంది.వారి అసంతృప్తి ,ఎమ్మెల్యే పనితీరుపై వారికున్న వ్యతిరేకత స్థానిక ఎన్నికలలో బీజేపీకి తీవ్ర నష్టం కలిగించే అవకాశం ఉంది.నిర్మల్‌లో ఈ పరిణామాలు రాబోయే స్థానిక ఎన్నికలపై ఎలాంటి ప్రభావం చూపుతాయో వేచి చూడాలి..

# ఆడబిడ్డల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** ఆడబిడ్డల సంక్షేమ ప్రభుత్వ ద్వేయమని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ పేర్కొన్నారు .జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ సీఎం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ,వృద్ధుల, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ ,మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 46 మంది లబ్ధిదారులకు 46 లక్షల కళ్యాణ లక్ష్మి చెక్కులను ,117 మంది లబ్ధిదారులకు 34 లక్షల 58వేల 500 రూపాయల విలువ గల చెక్కులను అందజేశారు.మంత్రి మాట్లాడుతూ మండలనికి సంబంధించిన కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు మంత్రిగా పంపిణీ చేయడం సంతోషంగా ఉందని అన్నారు.ఆడబిడ్డల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టు బడిఉందన్నారు .వారి ఆర్థిక అభివృద్ధికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు .రైతు రుణమాఫీపై టిఆర్ఎస్ పార్టీ నాయకులు చేస్తున్న అసత్యపు ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని అర్హత ఉన్న ప్రతి మహిళకు ఇందిరమ్మ ఇండ్లు వర్తించేలా చూడటం తమ బాధ్యత అని గుర్తు చేశారు.అదేవిధంగా ప్రజలకి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మండల అధికారులు,స్పెషల్ ఆఫీసర్ ప్రజాప్రతినిధులు నాయకులు చూసుకోవాలని అన్నారు. అదేవిధంగా నూతనంగా తెలంగాణ రాష్ట్ర మంత్రిగా నాలుగు శాఖలకి బాధ్యతలు చేపట్టడం జరిగింది కావున వాటికి సంబంధించిన సమస్యలు ఏమి ఉన్న నేరుగా నా దృష్టికి తీసుకురండి నేను వారంలో రెండు రోజులు తప్పక నియోజకవర్గంలోనే ఉంటాను అని మాట ఇవ్వడం జరిగింది. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా సంతోష్, వైస్ చైర్మన్ పురాపాటి రాజిరెడ్డి, మాజీ సర్పంచులు చిర్ర గంగాధర్ రేవెళ్ళ సత్యనారాయణ గౌడ్,పురంశెట్టి వెంకటేశం, రేవెళ్ళ లింగయ్య గౌడ్ ,ఇర్నాల రాజేశ్వర్ ,మాజీ ఎంపీటీసీ సభ్యులు దాసరి తిరుపతి గౌడ్ ,మదాసు రవి యూత్ అధ్యక్షులు పురంశెట్టి గౌతమ్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాపల్లి గంగన్న ,కోంద్ర గంగారెడ్డి, నేరెళ్ళ దేవేందర్ గౌడ్, కాషా గంగాధర్ ,ఆకుల సుమన్ గౌడ్, కొండ వెంకటేష్ గౌడ్ ,అవునూరి శ్రీధర్, శనిగారపు మల్లేశం ,ఓరుగంటి తిరుపతి, కొక్కుల జలంధర్ రాజు ,రాజేందర్ ,రాజేశ్వర్ రావు ,రామ్మోహన్ రెడ్డి ,చెవులమద్ది గంగాధర్ ,గురిజాల బుచ్చిరెడ్డి ,తాడగొండ విజయ్ ,చిర్ర దిలీప్ ,ఓర్సు విజయ్ ,నల్ల విక్రమ్ రెడ్డి ,టౌన్ అధ్యక్షులు నేరెళ్ళ మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్‌లో ఘనంగా జాతీయ గణాంక దినోత్సవ వేడుకలు




**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆదివారం జాతీయ గణాంక దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గణాంక శాస్త్ర ప్రఖ్యాత శాస్త్రవేత్త ప్రొపెసర్ పి.సి మహాలనోబీస్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి (సిపిఓ) జీవరత్నం మాట్లాడుతూ,దేశానికి బలమైన గణాంక మౌలిక వ్యవస్థను రూపొందించడంలో ప్రొఫెసర్ మహాలనోబీస్ చేసిన సేవలను గుర్తించుకుంటూ ప్రతి సంవత్సరం ఆయన జయంతి అయిన జూన్ 29న జాతీయ గణాంక దినోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు.ఆయన సేవలను స్మరించుకుంటూ,2023 24 సంవత్సరానికి సంబంధించిన జిల్లా గణాంక హ్యాండ్‌బుక్‌ను ఈ సందర్భంగా విడుదల చేశారు.ఈ వేడుకల్లో రిటైర్డ్ గణాంక శాఖ అధికారులు మోహన్ దాస్,హన్మండ్లు,డిగ్రీ కళాశాల అధ్యాపకులు రమేష్,జిల్లా గణాంక శాఖ అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ప్రజాపక్షం/కొత్తపల్లి:** కొత్తపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌కు చెందిన 1984 85వ పదవ తరగతి బ్యాచ్ విధ్యార్థులు ఆదివారం స్థానిక జయగార్డెన్లో నలబై సంవత్సరాల అనంతరం ఒకే వేదికపై పూర్వ విధ్యార్థుల సమ్మేళనం జరుపుకున్నారు. తమకు చదువు చెప్పిన గురువులను ఆహ్వానించి ఘనంగా సత్కరించారు. ప్రధానోపాధ్యాయులు సిహెచ్ ప్రమీలాదేవి, ఉపాధ్యాయులు గోపాల్‌రావు, కిషన్‌రావు, నిజాముద్దీన్, సత్యనారాయణ, వెంకట్‌రెడ్డిలను ఘనంగా సత్కరించారు. ముఖ్య అతిథులుగా స్నేహితులైన మాజీ మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, మాజీ ఎంపిపి వాసాల రమేష్, కోరుట్ల మాజీ మున్సిపల్ చైర్మన్ అంబల్ల మాధవిలను సన్మానించారు. అనంతరం పూర్వ విధ్యార్థులు ఆటపాటలతో ఆనందంగా సందడి చేశారు. కార్యక్రమంలో రుద్ర రాజేందర్, పడాల సత్యనారాయణ, రాజంగి మధు, గజ లక్ష్మి నారాయణ చారి, పల్లెల నాగేందర్, ఉమెన్స్ రాజేందర్‌రెడ్డి, గుండేటి మునిందర్, ఎన్నం సుధాకర్, మంచిగట్ల గంగారాం, వాసం రవీందర్, పెరుమాళ్ల మల్లేశం, కొల్లెపు సాయిలు, తదితరులున్నారు.

## ప్రతి ఒక్కరూ సీజనల్ వ్యాధులపై అప్రమతం

జగిత్యాల జిల్లా ఉపవైద్యాధికారి శ్రీనివాస్



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** వర్షాకాలం ప్రారంభం అవుతున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలన్నాలని జగిత్యాల జిల్లా ఉపవైద్యాధికారి శ్రీనివాస్ అన్నారు. జగిత్యాల రూరల్ మండలంలోని లక్ష్మి పూర్ రెసిడెన్షియల్ స్కూల్లో ఆదివారం రోజున విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఉపవైద్యాధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు. జిల్లా ఉపవైద్యాధికారి మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉండే వారందరు, రెసిడెన్షియల్ స్కూల్ లో ఉండే పిల్లలు వర్షాలు కురుస్తున్న సమయంలో ప్రబలే వ్యాధుల నుంచి రక్షించేందుకు ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. రెసిడెన్షియల్ స్కూల్లో ఐఆర్ఎస్‌ను స్ప్రే చేయించడం, స్కూల్ అవరణలోని తొట్టెల్లో, ఏమైనా వస్తువులలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలి. వారానికి రెండు రోజులు స్ప్రే చేయించడం, దోమలు కుట్టకుండా జాగ్రత్తలు పాటించేలా పిల్లలకు స్కూల్ లో టీచర్ అవగాహన కల్పించాలని జగిత్యాల జిల్లా ఉపవైద్యాధికారి శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి పూర్ రెసిడెన్షియల్ స్కూల్ టీచర్స్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రాజురలో పశువుల పండుగ



**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని రాజుర గ్రామంలోని పశువుల పండగ గురువారం నుండి ఆదివారం వరకు గ్రామలోని ఊరడమ్మా వద్ద బండారి పోసి ఆదివారం రోజున ఊరడమ్మ వద్దా,గ్రామంలోని పోచమ్మ,మహాలక్ష్మి ,ముత్యాలమ్మ,చిలకల చిన్నమ్మ ఆలయాల వద్ద గ్రామస్తులు ప్రత్యేక పూజలు బోనాలు సమర్పించి పాడిపంటలు బాగా ఉండాలని వృత్తి వ్యాపారాలు అభివృద్ధి చెందాలని సుఖ సంతోషాలతో జీవించాలని ఆ దేవతలను వేడుకున్నారు.అలాగే పశువుల కోసం ఎలాంటి రోగాలు రాకుండా పందిని పాతిపెట్టి దాని నుండి దాటించడం జరిగింది.ఎందుకంటే వాటికి ఎలాంటి హానీ జరగకుండా ఉంటాయని గ్రామస్తుల నమ్మకం అనంతరం గ్రామంలోని వనభోజనం కార్యక్రమం అందరూ ఊరు వారందరూ కలిసి పిల్లలతో వనభోజనం చేసుకోవడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వీడీసీ చైర్మన్ ముత్తా గౌడ్,మాజీ ఎంపీటీసీ ఓరికే నర్సవ్వ,పోతన్న గ్రామ వీడిసి పెద్దలు రవి,మహేందర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## రమేష్ రాథోడ్ వర్ధంతి

(మొదటి పేజీ తరువాయి)

నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే లు రామారావు పటేల్,పాల్వాయి హరీష్,మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు రావుల రాంనాథ్,మాజీ ఉమ్మడి నిర్మల్ మండల పరిషత్ అధ్యక్షుడు వి.సత్యనారాయణ గౌడ్,జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్,నాయకులు శనిగారపు చిన్నయ్య,బీజెవైయం జిల్లా అధ్యక్షుడు ఒడిసెల అర్జున్,పట్టణ అధ్యక్షుడు ఆకుల కార్తీక్,పట్టణ నాయకులు కొండాజి శ్రావణ్,జాప ప్రసాద్,గంజి రాజు,మండల నాయకులు తాజా మాజీ ఎంపీటీసీ కోరిపెల్లి రాజేశ్వర్ రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మహా న్యూస్ కార్యాలయంపై దాడి నీచమైన చర్య

ప్రజా సంఘాల విమర్శ



ప్రజాపక్షం/ముత్తారం/మంథని :హైదరాబాద్ నడి ఒడ్డున మహా న్యూస్ కార్యాలయంపై టిఆర్ఎస్ గుండాల దాడిని నిరసిస్తూ ఈ రోజు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో చౌరస్తాలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ టిఆర్ఎస్ నాయకుల ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని ప్రసారం చేసినందుకు మరియు వాస్తవ విషయాలను ప్రజలకు తెలియపరచినందుకు కొందరు టిఆర్ఎస్ గుండాలు మహా న్యూస్ కార్యాలయం పై దాడి చేసి సిబ్బంది పైన మహిళా జర్నలిస్టుల పైన దాడి చేసి కారులను, కార్యాలయ ఫర్నిచర్ ధ్వంసం చేయడం జరిగిందని ఇది అత్యంత హేయమైన పిరికిపంద చర్య అని అన్నారు. ప్రజా సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయని రాజ్యాంగానికి నాలుగవ మూల స్తంభంగా ఉన్న మీడియా గొంతు నొక్కడం నీచమైన చర్యగా భావిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ ప్రధాన ప్రతిపక్ష పాత్ర నిర్వహించడంలో విఫలం చెందిందని విమర్శించారు. జర్నలిస్టులకు రక్షణ చట్టాలు తీసుకురావాలని దాడి చేసిన బిఆర్ఎస్ గుండాలను వెంటనే అరెస్ట్ చేసి, కఠినంగా శిక్షించాలని మీడియా స్వేచ్ఛను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గొర్రెంకల సురేష్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మంథని లింగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎల్బుల సురేష్, పేరుక సుమన్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## వినూత్నంగా జాతీయ కెమెరా దినోత్సవం



ప్రజాపక్షం / ధర్మపురి : జగిత్యాల జిల్లా ధర్మపురి మండల ఫోటో, వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం జాతీయ కెమెరా దినోత్సవం వినూత్నంగా నిర్వహించారు. ప్రపంచ ఛాయచిత్ర యంత్ర దేవత పూజలను ఘనంగా నిర్వహించారు. ధర్మపురి శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ మండపంలో అర్చకుడు గుండి అశ్విన్ శర్మ వేదమంత్రోచ్ఛరణల మధ్య కెమెరాకు పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం ఛాయచిత్ర యంత్ర దేవత చిత్రపటం ముందు కెమెరాలు ఉంచి ప్రత్యేక అర్చనలు జరిపారు. ధర్మపురికి చెందిన సీనియర్ ఫోటో గ్రాఫర్ వడ్లూరి రవీందర్ స్వయంగా మట్టితో ఛాయచిత్ర యంత్ర దేవత విగ్రహమును తయారు చేశారు. కెమెరా పరిభాషలో కెమెరాకు మృత్తికా ఛాయచిత్ర యంత్ర దేవికి ప్రత్యేక అర్చనలు, ధూప దీప నివేదన మంగళ హారతి మంత్రపుష్పం ఇత్యాది కార్యక్రమాలు నిర్వహించారు. అదే మాదిరిగా ధర్మపురి ఫోటో గ్రాఫర్లు ప్రపంచ ఫోటో గ్రాఫర్ల సంక్షేమ కొరకు గత ఐదు సంవత్సరాలుగా ఛాయాచిత్ర యంత్ర దేవత పూజలను నిర్వహించడం విశేషం.

## అత్తపై అల్లుడు దాడి



ప్రజాపక్షం/ముత్తారం : భూ తగాదాల వల్లే ఆస్తికోసం అత్తపై అల్లుడు దాడి చేసి తీవ్రంగా ఆ మహిళను గాయపరిచిన సంఘటన పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలం పోతారం గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని పోతారం గ్రామానికి చెందిన బూర్ల లక్ష్మి (65) అనే మహిళలను బుధవారం రమేష్ వ్యవసాయ భూమి వద్ద ఎవరు లేని సమయంలో ఐరెన్ రాడ్డు తో దాడికి పాల్పడగా లక్ష్మి తలకు తీవ్రగాయల తోపాటు రెండు చేతులు విరిగినట్లు సమాచారం గ్రామస్తులు పోలీస్ లకు సమాచారం ఇవ్వగా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన మహిళను హుటాహుటిన పెద్దపల్లి ఆసుపత్రికి తరలించాలని సూచించడంతో చికిత్స కోసం హస్పిటల్ కు తరలించారు. ఆస్తి తగాదాల వల్లే దాడి జరిగినట్లు స్థానికులు తెలిపినట్లు తెలుస్తుంది.

## కల్యాణ లక్ష్మి ఇచ్చారు.. తులం బంగారం ఏది..?

బిఆర్ఎస్ శ్రేణుల సూటి ప్రశ్న




ప్రజాపక్షం/ముత్తారం/మంథని : ప్రభుత్వం ద్వారా మంజూరు అయిన కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేయడం బాగానే ఉంది కానీ తులం బంగారం సంగతి ఏమిటని బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఏగోలపు శంకర్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు తగరం శంకర్ లాల్ లు ప్రశ్నించారు. ఆదివారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కళ్యాణ లక్ష్మి తో పాటు ప్రతి ఆడబిడ్డకు తులం బంగారం ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించారన్నారు. మంథని ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో కమిటీ చైర్మన్ గా వ్యవహరించారన్నారు. కళ్యాణ లక్ష్మి చెక్కులతో పాటు తులం బంగారం అందజేస్తామని ఎన్నో సభల్లో ఆయన ప్రకటించారని మరి కేసిఆర్ అమలు చేసిన విధంగానే చెక్కులు మాత్రమే పంపిణీ చేయడం ఏంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో చెప్పిన తులం బంగారం ఎందుకు పంపిణీ చేయలేదని ప్రశ్నించారు. . ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆ పార్టీ నాయకులను పథకాల గురించి నిలదీయాలని సూచించారు. ఈ విలేకరుల సమావేశంలో మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్ బి ఆర్ ఎస్ మండల యూత్ అధ్యక్షుడు కొండ రవీందర్ సీనియర్ నాయకులు పుప్పాల తిరుపతి, జక్కు శ్రావణ్, అసిఫ్ ఖాన్, ఇర్ఫాన్, జావీద్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బెంచీల వితరణ



ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : విశాఖ చారిటబుల్ ట్రస్ట్ వారు ఊషన్నపల్లి ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు 40 బెంచీలు అందజేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య తెలిపారు. ఆదివారం ఆయన పిల్లల కోసం ఊషన్నపల్లిలోని పాఠశాల తరగతి గదుల్లో బెంచీలను వేయించారు.ఈ సందర్భంగా ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ పాఠశాల పిల్లలకు బెంచీలు లేకపోవడంతో వారు నేల మీద కూర్చుంటున్నారని, పిల్లలు ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలియజేస్తూ గౌరవ పెద్దపల్లి ఎంపీ, మాజీ ఎంపీ, ప్రస్తుత కార్మిక శాఖ మంత్రికి లేఖ రాసినట్లు ఆయన తెలిపారు. పాఠశాల పిల్లల ఇబ్బందులను గమనించిన వారు పిల్లల సౌకర్యార్థం విశాఖ చారిటబుల్ ట్రస్ట్ నుంచి ఊషన్నపల్లి ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు 40 బెంచీలను ఉచితంగా పంపించారు. గతంలో శ్రీరాంపూర్ ఎస్సీ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో తాను పనిచేసిన సమయంలో ఈర్ల సమ్మయ్య పాఠశాల పిల్లల కోసం విశాఖ చారిటబుల్ ట్రస్ట్ నుంచి 30 బెంచీలు, రామగుండం ఎన్టిపిసి నుంచి రూ.40 వేల విలువైన డెస్క్ బెంచీలను తెప్పించారు. ఆ పాఠశాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేశారు. అదగ్గానే పిల్లల కోసం 40 బెంచీలు పంపించిన విశాఖ చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్, మాజీ ఎంపీ, ప్రస్తుత రాష్ట్ర మంత్రి, గడ్డం వివేక్, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణకు ఈర్ల సమ్మయ్య కృతజ్ఞతలు తెలియజేశారు. 40 బెంచీలు మంజూరు చేయడంలో సహకారం అందించిన మిత్రులందరికీ ఆయన ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాల అందరిది. తనకు అందరూ సమానమేనని, పాఠశాల అభివృద్ధికి అన్ని పార్టీలు, వర్గాల సహకారం తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

## పాఠశాలలో పుస్తకాల విక్రయాలపై ఎంఇఓ సీరియస్



ప్రజాపక్షం/నర్సాపూర్ జి: పాఠశాలలో పుస్తకాల విక్రయాలపై ఎంఈఓ సీరియస్ రాంపూర్‌లోని సెయింట్ థామస్ ఉన్నత పాఠశాలను ఆదివారం మండల విద్యాధికారి సాయన్న సందర్శించారు.పాఠశాలలోనే పాఠ్యపుస్తకాలు,నోటుపుస్తకాలు విక్రయిస్తున్నట్లు ఆయన గుర్తించారు.తక్షణమే ఈ విక్రయాలను నిలిపివేయాలని పాఠశాలను నిలిపివేయాలని పాఠశాల యాజమాన్యాన్ని ఎంఈఓ ఆదేశించారు.విక్రయాలు జ రుగుతున్న గదిని సీజ్ చేశారు.పాఠశాలల్లో పుస్తకాల విక్రయం నిబంధనలకు విరుద్ధమని ఎంఈఓ స్పష్టం చేశారు.

## యువత క్రీడల్లో రాణించాలి

భీమరాజు కనకరాజు



ప్రజాపక్షం / చందుర్తి : యువత మత్తు పదార్థలకు దూరంగా ఉంటూ క్రీడల్లో రాణించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భీమ రాజు కనకరాజు అన్నారు. సిపిఎల్ సీజన్ 3 లో భాగంగా మండలం లోని మూడపల్లి గ్రామ మైదానం లో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తుండగా ఆదివారం ఛత్రపతి టీం క్రీడాకారులకు ఆయన క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారం తో ఏడాది కాలం లోపే మూడపల్లి గ్రామంలో క్రీడా మైదానాన్ని అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ఈ కార్యక్రమం లో క్రికెట్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## సరస్వతి శిశుమందిర్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ప్రజాపక్షం/జమ్మికుంట: జమ్మికుంట పట్టణంలోని సరస్వతి శిశు మందిర్ 2000 2001 విద్యాసంవత్సరం 10వ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. 25 సంవత్సరాల అనంతరం ఒకే వేదికపై కలుసుకుని పాతజ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. శ్రీ సరస్వతి మందిర్ నేర్పిన జ్ఞానాన్ని జోడించుకుని ఎంతో నైపుణ్యం పొందామని, తమ బ్యాచ్‌లో చాలా మంది అమెరికా, సింగపూర్, ఆస్ట్రేలియాలో స్థిరపడ్డామని, ఇప్పటికీ పాఠశాలను మర్చిపోలేక పోతున్నామని అప్పటి విద్యార్థులు తమ అనుభవాలను వెలిబుచ్చారు. చదువు చెప్పిన గురువులను సత్కరిస్తూ పూలమొక్కను అందించారు. పాఠశాల సమితి అధ్యక్ష కార్యదర్శులు ఆవాల రాజారెడ్డి, ఆకుల రాజేందర్, ప్రబంధకారిని అధ్యక్ష కార్యదర్శులు శీలం శ్రీనివాస్, దాసరి రవీందర్, పోకాల రవీందర్‌రెడ్డి, కేతుపెల్లి మాధవరెడ్డి, ప్రధానాచార్యులు గుడికందుల సుదర్శన్, పూర్వాచార్యులు బుర్ర శివయ్య, చెరుకు సోమయ్య, డింగరి రవికుమార్, దూడం సాంబయ్య, త్రివెంగల ఆచార్యులు, ఆకినపల్లి వరప్రసాద్, శ్రీనివాస్, ఇనుకొండ దేవేందర్ రెడ్డి, కర్నాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయుడికి సన్మానం



ప్రజాపక్షం/కరీంనగర్: అవిశ్రాంతంగా విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయుడు నారదాసు ప్రభాకర్‌రావును సహచర ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, మిత్రులు, అభిమానులు, కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానించారు. పట్టణంలోని కెమిస్ట్రీ భవన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన పదవీ విరమణ సన్మాన సభలో పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం నర్సాపూర్ మండల ప్రజాపరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన ప్రభాకర్ రావును పెద్దపెల్లి పిఆర్‌టియు ఉపాధ్యాయ సంఘం కార్యదర్శి, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు కిమ్స్ ఎడ్యుకేషన్ డైరెక్టర్‌తో పాటు ఆయా ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానం చేసి జ్ఞాపికను ప్రదానం చేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ పదవీ విరమణ చేసిన వారు శేష జీవితం సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో గడపాలని కోరారు.



## రాజశేఖర్ ఆత్మహత్య బాధాకరం...

### రూ.లక్ష సాయం అందజేసిన బిఆర్ఎస్ నేతలు

**ప్రజాపక్షం / కాగజ్‌నగర్ :** సిర్పూర్ నియోజకవర్గంలోని అగర్‌గూడ గ్రామానికి చెందిన తుమ్మిడ రాజశేఖర్ నాలుగు రోజుల క్రితం ఆత్మహత్య చేసుకున్న ఘటన తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనకు స్పందించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాజశేఖర్ కుటుంబాన్ని ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ, యువత ఆత్మహత్యలు చేసుకోవడం గుండెను కలచివేసే విషయం. రాజశేఖర్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటాం. ఇప్పటివరకు ఇచ్చిన హామీ మేరకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తున్నాం. రాజశేఖర్ మరణానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ లెందుగురే శ్యామ్‌రావు, యూత్ ప్రెసిడెంట్ కాశీపాక రాజు, బిట్టు శ్రీను, మాజీ కౌన్సిలర్ మినజ్, శోభన్, షకీర్, దందేరా మల్లేష్ తదితర బీఆర్ఎస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాజశేఖర్ కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే కోనప్ప ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం / పెంచికల్ పేట :** పెంచికల్ పేట మండలంలోని అగర్ గూడ గ్రామానికి చెందిన తుమ్మిడే రాజశేఖర్ గతంలో యజమాని రాచకొండ కృష్ణ వేధింపులు తాళలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మంచిర్యాలలో చికిత్స పొందుతూ మరణించిన ఈ సంఘటన నేపథ్యంలో, బాధితుడి కుటుంబాన్ని ఆదివారం సిర్పూర్ మాజీ ఎంఎల్ఏ కోనేరు కోనప్ప తరపున మాజీ జెడ్‌పి చైర్మన్ కోనేరు కృష్ణరావు, కోనేరు చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ కోనేరు వంశీ పరామర్శించారు. ఈ సందర్భంగా కోనప్ప తరపున రూ.1 లక్షను, అలాగే ఆయన అభిమానులు, దాతల సహకారంతో సమకూరిన రూ.2,75,000లతో కలిపి మొత్తం రూ. 3,75,000లను బాధిత కుటుంబానికి స్థానిక నాయకులతో కలిసి అందజేశారు. ఆర్థిక సహాయం అందజేస్తూ వారు కుటుంబానికి పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంలో రాజశేఖర్ తల్లి మాట్లాడుతూ, నాకు కడుపుకోత మిగిల్చిన రాచకొండ కృష్ణ భార్యను వెంటనే అరెస్ట్ చేయాలి. లేకపోతే సోమవారం పెద్దఎత్తున ఉద్యమానికి దిగుతాం అంటూ వేదన వ్యక్తం చేశారు. యువకుడి చిత్ర పటానికి అశ్రునయనాలతో నివాళులు అర్పించిన కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తీవ్ర శ్వేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంజీవ్, మాజి కోఆప్షన్ సభ్యులు సుదాకర్, సాజిద్, మండల నాయకులు చౌదరి, తిరుపతి, నాగ్, నూరి శ్రీనివాస్, కోనేరు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థులు సమ్మేళనం

### విహన్ సొసైటీ సేవా సంస్థను ఏర్పాటు చేయడం అభినందనీయం : ఎమ్మెల్యే ధన్‌పాల్



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** విహన్ సొసైటీ సేవ సంస్థను ఏర్పాటు చేయడం అభినందనీయమని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. ఆదివారం నగరంలోని పద్మనగర్ కోటగల్లీలోని వివేకానంద విద్యాలయం ఉన్నత పాఠశాలలో 199798 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంతో విహన్ సొసైటీ సేవ సంస్థను అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణచే స్థాపించి ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నగరంలోని డీఆర్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాలలో స్థిరపడిన విద్యార్థులంతా సమావేశమై ఆనాటి జ్ఞాపకాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులంతా సొసైటీ నిర్వహించే కార్యకర్తలు, మిత్రులు సేవ కార్యక్రమాలు చిన్ననాటి స్మృతులను గుర్తు చేసుకుని రోజంతా సంతోషంగా గడిపారు.

## కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కలిసిన మేడపాటి



ప్రజాపక్షం/బోధన్: నిజామాబాద్ జిల్లా కేంద్రంలో పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభోత్సవానికి విచ్చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షాను బోధన్ బిజెపి నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, వడ్డీ మోహన్ రెడ్డి, అడ్లూరి శ్రీనివాస్ లు మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా ఎంపీ ధర్మపురి అరవింద్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల గ్రౌండ్‌లో నిర్వహించిన పసుపు బోర్డు ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షాను ఘనంగా స్వాగతం పలికారు.

## మోర్తాడ్ లో వరినాట్లు వేసేందుకు సిద్ధమవుతున్న రైతులు



**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో రైతులు పొలాలను దుక్కుతున్న నారు పోసి నీరు పట్టి పొలాన్ని దమ్ము చక్రాలతో దమ్ము చేసి నారువేయటానికి భూమిని సిద్ధం చేసి ఉంచారు. మోర్తాడ్ ముసలమ్మ చెరువులో సాగునీరు లేనప్పటికీ కూడా రైతులు నారు పోసి పొలాలను నాట్లకు సిద్ధం చేశారు. నాటు వేయడానికి నారు సిద్ధమవుతుందని స్థానిక రైతులు తెలిపారు. త్వరలోనే పొలాల్లో నాట్లు వేస్తామని రైతుల ఇక్కడ కూలీల కొరత వల్ల బీహార్, మహారాష్ట్ర వాళ్లు ఇక్కడికి వచ్చి నాటు వేస్తారు. కొందరు రైతులు నాటు వేసే బిహారి కూలీల వద్ద వరి నాట్లు వేయించుకోవడానికి సిద్ధమవుతున్నారని స్థానిక రైతులు తెలిపారు.

## భీమ్‌గల్‌కు కోర్టు మంజూరు

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** భీమ్‌గల మండల ప్రజలు చిరకాల కోరిక అయిన కోర్టును ఎట్టకేలకు హైకోర్టు మంజూరు చేసింది.జూనియర్ సివిల్ జడ్జ్ కమ్ జూడిషియల్ ఫస్ట్‌క్లాస్ కోర్టును మంజూరు చెసినట్లు సర్వసమాజ్ కమిటి అధ్యక్షుడు నీతం రవి తెలిపారు.కోర్టు మంజూరు కావడం పట్ల మండల ప్రజలకే కాకుండా చుట్టు పక్కల మండలాల ప్రజలకు కూడా సౌకర్యవంతంగా మారనుందన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

### సిఐ సత్యనారాయణ, ఎస్ఐ మధుకర్



**ప్రజాపక్షం / కేరమేరి :** సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవగాహనతోనే మోసాల నుండి దూరంగా ఉండాలని కాగజ్ నగర్ డివిజన్ సిఐ సత్యనారాయణ, ఎస్ఐ మధుకర్ సూచించారు. జూన్ 29న కేరమేరి మండలంలోని గ్యాగం గ్రామంలో పోలీస్ శాఖ నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ, బ్యాంకు ఖాతా, ఎటిఎం పిన్, ఓటిపి వంటి వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులకు చెప్పకూడదు. ఆశ చూపిస్తూ వచ్చే ఫోన్ కాల్స్, లింకులపై స్పందించరాదు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 100 నంబర్‌కు కాల్ చేయాలి అని స్పష్టం చేశారు. వ్యక్తిగత ఫోటోలను డిపిలుగా పెట్టుకోవద్దు. పోలీసులకు బ్యాంకు వివరాలు చెప్పాల్సిన అవసరం ఉండదు. గుర్తు తెలియని నంబర్ల నుంచి విసిగించే కాల్స్ వస్తే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని తెలిపారు. అనంతరం ఎస్ఐ మధుకర్ మాట్లాడుతూ, మద్యం, గంజాయి, ఇతర మత్తు పదార్థాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాయి. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల విద్యా, ఉపాధి అవకాశాలు దెబ్బతింటున్నాయి. గంజాయి సాగు చేసినా, రవాణా చేసినా ప్రభుత్వ పథకాలు రద్దయ్యే ప్రమాదం ఉంటుంది. డ్రగ్స్ సరఫరా చేసేవారిపై పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరించేందుకు సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఐపిఎల్ బెట్టింగ్‌లు, ఆన్‌లైన్ గేమ్స్ ద్వారా యువత వేల నుంచి లక్షల రూపాయల వరకు నష్టపోతున్నారు. నగరాలతో పాటు పల్లెల్లోకూ ఈ విష సంస్కృతి విస్తరిస్తోంది. కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతున్న పరిస్థితి ఆందోళన కలిగిస్తోంది. యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగాల్లో స్థిరపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రప్రస్థ టౌన్‌షిప్ వెంచర్‌పై వస్తున్న ఆరోపణలు అవాస్తవం

### అడ్డగోలు ఆరోపణలు చేస్తే బెదిరేది లేదు.. యజమాని గట్టు శ్రీనివాస్




**ప్రజాపక్షం / ఆర్మూర్ :** మునిసిపల్ పట్టణ కేంద్రంలోని పెర్కిట్ శివారులోగల సర్వే నెంబరు 294/1/ఆ, 294/2/ఆ, 294/3/ఆ లలో మూడు ఎకరాల 28 గుంటల స్థలంలో అన్ని అనుమతులు తీసుకొని ఇంద్రప్రస్త టౌన్ షిప్ అనే పేరుతో వెంచర్ వేసినట్టు యజమాని గట్టు శ్రీనివాస్ ఆ వెంచర్లో ఆదివారం మీడియాతో మాట్లాడారు. తాను ఎవరిని మోసగించలేనని అనవసరంగా తన వెంచర్‌పై తనపై అబద్దపు, అసత్య అవాస్తవాలను అంటగడుతున్నారని ఖండించారు. ఇంద్రప్రస్త వెంచర్‌లో తాను దాదాపుగా 60 ప్లాట్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ప్లాట్లు అమ్మకాలు జరిగాయని తెలిపారు. తన మిత్రుడు క్లాస్‌మేట్ అయిన మ్యాక నవీన్, అనే వ్యక్తికి ఎటువంటి లాభాపేక్షించకుండా, ఇంకో మిత్రుడు మధ్యవర్తి ద్వారా వచ్చి తక్కువ ధరకు మూడు ప్లాట్లను తన దగ్గర కొనుగోలు చేశారని, సగం డబ్బులు చెల్లించారని, మిగతా రూపాయలు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వారిని ఎన్నోసార్లు తాను వేడుకొన్నానని అయినా వారు మిగతా డబ్బులు చెల్లించకుండా రిజిస్ట్రేషన్ చేసుకోకుండా కాలయాపన చేసి తీరా తన వెంచర్‌పై తనపై లేని పోని అబద్దాలను అవాస్తవాలను పుట్టిస్తున్నారని ఆయన మండిపడ్డారు. 2021లో తనవద్దనుండి ఏడు వేల రూపాయలకు గజం చొప్పున ఉంటే నా మిత్రుడు అని 4,500 రూపాయలకు గజం చొప్పున, 333 గజాలను ఇచ్చానని, అందుకుగాను 7 లక్షల 65 వేల రూపాయలు తనకు చెల్లించారని, మిగతా రూపాయలు చెల్లించి సదరు ప్లాట్ల యొక్క రిజిస్ట్రేషన్‌లను చేసుకోవాలని వారిని ఎన్నో సార్లు కోరడం జరిగిందన్నారు. వాస్తవానికి వారు డబ్బులు చెల్లించకుండా రిజిస్ట్రేషన్ తాను ఏవిధంగా చేయించాలని ఆయన ప్రశ్నించారు. భూమి యజమానులకు తానుకూడా డబ్బులు వడ్డీతో సహా చెల్లిస్తున్నానని వాపోయారు. తనకు దాదాపు నాలుగు సంవత్సరాల నుంచి మిగతా రూపాయలు చెల్లించకుండా ఇప్పుడు వచ్చి వారికి రిజిస్ట్రేషణ్ చేసి ఇస్తలేనని చెప్పేసి, అబాండాలు మోపడం సమంజసం కాదన్నారు. తన వద్దకు కొంతమందిని తీసుకొచ్చి బెదిరింపులకు పాల్పడి డబ్బులను వాపస్ ఇవ్వాలని లేదంటే, అంతు చూస్తామంటు బెదిరింపులకు పాల్పడ్డారని మీడియాతో ఆవేదన వ్యక్తం చేశారు. లేఔట్ వచ్చి సుమారు రెండు సంవత్సరాలు అవుతుందని ఆయన మీడియాతో చెప్పారు. తన వెంచర్‌పై తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.



## అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

మంచిర్యాల ఎంఎల్ఎ ప్రేమ్ సాగర్ రావు

**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** గత ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేదని, కానీ ప్రజల మద్దతుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తోందని మంచిర్యాల జిల్లా ఎంఎల్ఎ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు. ఆదివారం నస్పూర్ పట్టణంలోని 18, 21వ వార్డుల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, అర్హులైన లబ్ధిదారులకు పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిరుపేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేరాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్ష. ఇందిరమ్మ ఇండ్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షల నిధులను ప్రతి అర్హులైన లబ్ధిదారునికి మంజూరు చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తాజా, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**ప్రజాపక్షం / మందమర్రి :** స్థానిక సింగరేణి పాఠశాలలో 2004 బ్యాచ్‌కి చెందిన విద్యార్థులు తమ చిన్ననాటి స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందిస్తూ స్ఫూర్తిదాయకంగా నిలిచారు. నిజమైన స్నేహం సంక్షోభాల్లోనే కనిపిస్తుందనడానికి ఇది మంచి ఉదాహరణగా నిలిచింది. వివరాల్లోకి వెళితే.. నెన్నెల మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన లింగంపల్లి శ్రీనివాస్ (37) ఇటీవల ఆర్ఎంపి వైద్యం వికటించడంతో అకాల మరణం చెందాడు. పేద కుటుంబానికి చెందిన శ్రీనివాస్ కుటుంబాన్ని ఆదుకోవాలనే నిబద్ధతతో అతని 2004 బ్యాచ్ స్నేహితులు ముందుకు వచ్చారు. స్నేహితులందరూ కలిసి రూ.50,000 సేకరించి, శ్రీనివాస్ కుమార్తె పేరుతో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ స్నేహితులు నీలి తిరుపతి, హేమచందర్ మాట్లాడుతూ, "అవసర సమయంలో చాటే స్నేహమే నిజమైనది. శ్రీనివాస్ లోటు తిరగలేనిది అయినా, అతని కుటుంబానికి మద్దతుగా నిలవడం మా బాధ్యతగా భావించామని తెలిపారు. ఈ సంఘటన స్నేహితత్వానికి జీవన్మాతంగా నిలుస్తూ, మరెన్నో మానవీయ సంబంధాలకు ఆదర్శంగా నిలుస్తోంది.

## భక్తిశ్రద్ధలతో మూడు రోజుల పాటు సుందరాకాండ పారాయణం



**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ :** లోకకల్యాణార్థంగా మహిళలు మూడు రోజుల పాటు భక్తిశ్రద్ధలతో సుందరాకాండ పారాయణం చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణ వాడ హనుమాన్ ఆలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొనగా, భక్తి వాతావరణం నెలకొంది. ఆలయంలో ముందుగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం సామూహిక సుందరాకాండ పారాయణం, రామరక్షా స్తోత్రం, మంత్రపుష్పం, మంగళహారతి నిర్వహించారు. చివరగా తీర్థ ప్రసాదం పంపిణీ చేయగా, మధ్యాహ్నం మహా అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా, పంటలు సమృద్ధిగా పండిపడి దేశం సుభిక్షంగా ఉండాలనే ఆకాంక్షతో ఈ పారాయణంలో పాల్గొన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోహిణి మసాదె, అరుంధతి, వారణాసి పద్మ, ఉమ, ఉష, సుధారాణి, మంజుల, ప్రియాంక, సుమిత్ర, లావణ్య, దీప, మంగమ్మ, విజయ తదితరులు పాల్గొన్నారు.

## మహా న్యూస్‌పై దాడికి నిరసనగా జర్నలిస్టుల ర్యాలీ



**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ :** హైదరాబాద్‌లో మహా న్యూస్ ఛానల్ కార్యాలయంపై జరిగిన దాడిని ఖండిస్తూ ఆసిఫాబాద్ జర్నలిస్టులు ఆదివారం పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. ఆసిఫాబాద్ మీడియా జెఎసి ఆధ్వర్యంలో అంబేడ్కర్ చౌక్ నుంచి ర్యాలీ నిర్వహించి అనంతరం నిరసన వ్యక్తం చేశారు. దాడికి వ్యతిరేకంగా జర్నలిస్టులు నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు సంఘాల నాయకులు మాట్లాడుతూ, మీడియా సంస్థపై దాడి చేయడం ఒక దారుణమైన చర్య. ప్రజాస్వామ్యంలో ఈ తరహా దాడులు అనవసరం. పత్రికా స్వేచ్ఛను లించే ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాం అని స్పష్టం చేశారు. దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు సంఘాల నాయకులు రవి నాయక్, అబ్దుల్ రెహమాన్, ప్రకాష్ గౌడ్, రాజ్ కుమార్, రాజు, ఖలీల్, సంతోష్, రమేష్, మోయిన్, వెంకటేష్, అవినాష్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల అభివృద్ధికి తల్లిదండ్రుల మద్దతు అత్యవసరం

మానసిక అవగాహన కార్యక్రమంలో డాక్టర్ మంజులారావు...



**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** పిల్లల భాగోద్వేగ వికాసం తల్లిదండ్రుల ప్రవర్తన శైలిలో మార్పు, సమర్థవంతమైన మద్దతును ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఎథిక్ అకాడమీ ప్రాంగణంలో బిల్డింగ్ బ్రిడ్జెస్ మానసిక అవగాహన కార్యక్రమను ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అపోలో సైకాలజిస్ట్ వైద్యులు సి.మంజులారావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ, పిల్లలను ఎప్పుడు ఇతరులతో పోల్చకూడదని, తల్లిదండ్రులు గతంలో తమకు ఎదురైన పరిస్థితులను ప్రస్తావిస్తు పిల్లలపై ఒత్తిడిని కలిగించకూడదని అన్నారు. పిల్లల ప్రపంచంలోకి అడుగుపెట్టి వారి కళ్ళతో ప్రపంచాన్ని చూసే ప్రయత్నం చేయాలని అప్పుడు మన సూచనలు వారి మనసులో నాటబడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ చరణ్‌రెడ్డి మాట్లాడుతూ, ఇలాంటి అవగాహన కార్యక్రమాలు కేవలం పాఠశాల స్థాయిలో కాకుండా సమాజానికి అవసరమైన విధంగా చేపట్టి తల్లిదండ్రులు మారుతున్న యుగానికి అనుగుణంగా తమ పాత్రను సమీక్షించుకోవాలని పిల్లల మనో వికాసం కేవలం చదువుతో కాదు మాటలతో నిర్మించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పట్టణంలోని ప్రముఖ వైద్యులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమం కోసం మోదీ నిరంతర కృషి

- బిజెపి నాయకులు రఘునాథ్ వెరబెల్లి...



**ప్రజాపక్షం/మంచిర్యాల:** రైతుల సంక్షేమం కోసం నిరంతరం కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్రమోడి కృషి చేస్తున్నారని బిజెపి రాష్ట్ర నాయకుడు రఘునాథ్ వెరబెల్లి అన్నారు. ఆదివారం కేంద్ర ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దండేపల్లి మండలం తాళ్ళపేట గ్రామంలో బిజెపి నాయకులు పర్యటిస్తు మోదీ 11 సంవత్సరాలుగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ స ందర్భంగా రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ, మోదీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, దేశ అభివృద్ధి కోసం కృషి చేస్తుందన్నారు. రైతుల కోసం కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా ఏడాదికి ప్రతి రైతుకు ఆరువేల రూపాయలు, యూరియా డిఎపిపై సబ్సిడీతో రైతులకు అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఆ పథకాన్ని అమలు చేయకుండా రైతులకు నష్టం చేస్తుందన్నారు. రైతుల సంక్షేమం వారి అభివృద్ధి కోసం మోదీ ప్రభుత్వం కృషి చేస్తుందని మరోక వైపు రాష్ట్రంలో అధికారంలో ఉన్న 420 కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయిందని తెలిపారు. రైతు భరోసా కింద ఇవ్వాల్సిన మరొక రెండు కిస్తీలు రైతులకు ఎగ్గొట్టి రైతులను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని అన్నారు. పూర్తి స్థాయిలో రైతు రుణమాఫీ చేయకుండా మొత్తం మాఫీ చేశామని కాంగ్రెస్ పార్టీ గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో ప్రజలను కాంగ్రెస్ పార్టీ మభ్యపెట్టాలని చూస్తుందని స్థానిక సంస్థలు ఎప్పుడు వచ్చినా ప్రతి గ్రామంలో గెలిచేది బిజెపి పార్టీయే అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బందెల రవిగౌడ్, మోటపలుకుల గురువయ్య, గోపతి రాజయ్య, సిపిరిశెట్టి శ్రీనివాస్, ఎర్రం విజేందర్, దొమ్మటి వెంకటేశ్ తదితులు పాల్గొన్నారు.

## 42 శాతం బిసి రిజర్వేషన్ బిల్లును తక్షణం అమలు చేయాలి

- మంచిర్యాల బిసి సదస్సులో బిసి మేధావుల ఫోరం చైర్మన్ చిరంజీవులు...

**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** బిసిల 42 శాతం రిజర్వేషన్ బిల్లును రాష్ట్ర ప్రభుత్వం సత్వరం అమలు చేయాలని తెలంగాణ బిసి మేధావుల ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఎఎస్ అధికారి చిరంజీవులు కోరారు. ఆదివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన బిసి చైతన్య సదస్సులో ముఖ్యవక్తగా పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ హైకోర్టు ఇచ్చిన 30 రోజుల వ్యవధిలో రిజర్వేషన్ అమలు చేయాలని కోరారు. రాజ్యాంగపు 9వ షెడ్యుల్ రక్షణ లేకపోతే బిసిరిజర్వేషన్ బిల్లు నిలబడదని ఆయన తెలిపారు. అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్ళి కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిసి రిజర్వేషన్ బిల్లును రాజ్యాంగపు 9వ షెడ్యుల్ లో చేర్చి రక్షణ కల్పించే బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని అన్నారు. అగ్రవర్ణాల కోసం ఈ డబ్ల్యు ఎస్ తీసుకువచ్చినప్పుడు ఆగమేఘాల మీద పనులన్ని చక్కబెట్టిన కేంద్ర ప్రభుత్వం అదే రీతిలో బిసి బిల్లుకి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. జాతీయ స్థాయిలో కులగణనను కేంద్ర ప్రభుత్వం సమర్థవంతంగా పూర్తి చేయాలని కోరారు. జాతీయ స్థాయి కులగణన ఫలితాల వెలుగులో 50 శాతం రిజర్వేషన్ సీలింగును రద్దు చేయించడానికి బిసి బిడ్డలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. బిసి మేధావుల ఫోరం ఆధ్వర్యంలో చేపట్టే పోరాటాలను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బిసిలు విజయవంతం చేయాలని కోరారు. ఈ సదస్సులో బిసి బడి నిర్వాహకులు పిడికిలి రాజు, బిసి ఇంటలెక్చువల్ ఫోరం కోర్ కమిటి సభ్యులు ప్రొఫెసర్ వీరస్వామి, వేణుకుమార్ మాట్లాడుతూ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో బిసి ఉద్యమాన్ని సమరశీలంగా కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ నీలకంఠేశ్వర్‌గౌడ్, బిసి ఐక్య వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు కనుకుంట్ల మల్లయ్య, సామాజిక న్యాయవేదిక కన్వీనర్ రంగు రాజేశం, బిసి రాజ్యాధికార సమితి జిల్లా కార్యదర్శి వేముల అశోక్, ఎంఆఓ శ్రీరామోజు కొండయ్య, సీనియర్ న్యాయవాది కర్రె లచ్చన్న , తుల మధుసూదన్, మాజీ వైస్‌చైర్మన్ ముఖేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ గోల్డెన్ జూబ్లి నూతన కమిటీ ప్రమాణం

**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** మంచిర్యాల లయన్స్‌క్లబ్ గోల్డెన్ జూబ్లి మూడవ నూతన కమిటి ప్రమాణ స్వీకారాన్ని స్థానిక లయన్స్‌భవన్‌లో ఘనంగా నిర్వహించారు. నూతన కమిటి అధ్యక్షులుగా కూరపాటి కిరణ్‌కుమార్, కార్యదర్శిగా ఇరుకుల్ల శివప్రసాద్ గుప్తా, కోశాధికారిగా సద్దనపు నరేష్ చందర్‌లతో పాటు నూతన కమిటి సభ్యులతో ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వర్‌రావు చేయించారు. ఈ సందర్భంగా నూతన కమిటి తమ పదవి కాలంలో పేద ప్రజలకు అవసరమైన సేవా కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్యాబినెట్ కోశాధికారి ఇరుకుల్ల ఆనంద్, రీజియన్ ఛైర్‌పర్సన్ ఉష్కెమల్ల రాజేంద్రప్రసాద్, జోన్ ఛైర్మన్ కె.అన్నపూర్ణ, కలిగిర సుగుణాకర్ రెడ్డి, లయన్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం వద్ద నల్లబ్యాడ్జీలతో ధరించి జర్నలిస్టుల నిరసన

**ప్రజాపక్షం/ లక్షెట్టిపేట :** మహా న్యూస్ కార్యాలయం పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించిన జర్నలిస్టులు, మంచిర్యాల జిల్లా లక్సెట్టిపేటలో అంబేద్కర్ విగ్రహం వద్ద నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. మహా న్యూస్ కార్యాలయంపై జరిగిన దాడిని నిరసిస్తూ ఆదివారం జర్నలిస్టులు ఆందోళనలో పాల్గొన్నారు. అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించి పోలీస్‌స్టేషన్ వద్ద బాధ్యత వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టు నాయకులు మాట్లాడుతూ, మహా న్యూస్ కార్యాలయంపై దాడి హేయమైన చర్య. ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా చేయాలంటే కారకులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి. సమాజానికి సేవలందిస్తున్న మీడియాపై దాడి చేయడం, వారి చేతాగని తనానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చింత అభినయ్, ప్రింట్ మీడియా అధ్యక్షులు రాజేశ్వర్ కుమార్, సీనియర్ పాత్రికేయులు రమేష్, వై శ్రీనివాస్, సత్యనారాయణ రాజు, తిరుపతి, బుర్ర శ్రీనివాస్, మహేందర్, అనిల్, సంతోష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బోనాలు..

ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి: సిద్దిపేట పట్టణం లోని బ్లాక్ ఆఫీస్ కుమ్మర సంఘం ఆధ్వర్యంలో ఆదివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. మహిళలు, చిన్నారులు భక్తి శ్రద్ధలతో అమ్మ వారిని దర్శించుకోని నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బెక్కంటి సంపత్, కొలిపాక శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు కనకయ్య, ఉపాధ్యక్షులు బాలమల్లు, కోశాధికారి దుర్గయ్య, కుమ్మరి కులస్తులు పాల్గొన్నారు.

# జాగృతి ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బొజ్జ మహదేవ్

ప్రజాపక్షం/కొండపాక: కొండపాక మండలం దుద్దెడ జాగృతి ఫ్రెండ్స్ అసోసియేషన్ నూతన పాలకమండలి కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.వ్యవస్థాపక అధ్యక్షుడు నారోజు రవీంద్రా చారి సభాధ్యక్షుతన జరిగిన ఎన్నిక ప్రక్రియలో అధ్యక్ష, కార్యదర్శులతో పాటు పాలకమండలి సభ్యులందరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా బొజ్జ మహదేవ్, ఉపాధ్యక్షుడిగా పబ్బోజు బ్రహ్మచారి, ప్రధాన కార్యదర్శిగా బూరుగుల వెంకటరమణ, కోశాధికారిగా బుస్స శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా పబ్బోజు రాజయ్య, డైరెక్టర్లుగా మల్లేష్ బాబు, తిరుపతి మల్లేశం, సలహాదారులుగా పెద్ది శ్రీనివాస్, వడ్ల కొండ శ్రీనివాస్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జాగృతి ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహిస్తున్న, సాంస్కృతిక, స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్తానని అధ్యక్షుడు బొజ్జ మహదేవ్ అన్నారు.

ఈ కార్యక్రమంలో పబ్బోజు ఆంజనేయులు, బుచ్చి రెడ్డి, పెద్దంకుల, శ్రీనివాస్‌గౌడ్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# మర్పడగలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాపక్షం/కొండపాక: కొండపాక మండలం మర్పడగ గ్రామ పంచాయతీలో కాంగ్రెస్ నాయకుడు ఏర్వ రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.సిద్దిపేటకు చెందిన ఓ ప్రైవేటు ఆసుపత్రికి చెందిన వైద్యులు, సిబ్బంది పరీక్షలు నిర్వహించారు.

నరాలకు, ఆర్థో, కంటికి సంబంధించిన వ్యాధుల పరీక్షలు నిర్వహించారు.సుమారు 250 మందికి పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ భూమిరెడ్డి, రాజు, బాల్ రాజు, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

# జనగామ కెమిస్ట్,డ్రగ్గిస్ట్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షునిగా ఆంజనేయులు

ప్రజాపక్షం/జనగామ టౌన్: జనగామ కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఆదివారం ఎన్నికల నామినేషన్ ప్రక్రియ నిర్వహించగా మూడు పోస్టులకు ఒక్కో నామినేషన్ చొప్పున మాత్రమే వచ్చాయి. దీంతో అధ్యక్షునిగా బడుగు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా బుక్క బాల భరద్వాజ్, కోశాధికారిగా యాదగిరి ఎన్నికైనట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎన్నికైన అధ్యక్షుడు ఆంజనేయులు మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి అనుక్షణం కృషి చేస్తానన్నారు. తమ ఎన్నికకు సహకరించిన సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

# మొక్కులు చెల్లించుకున్న భక్తులు



ప్రజాపక్షం/కౌడిపల్లి: మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో గల శ్రీ నల్ల పోచమ్మ ఆలయం ఆదివారం రోజున భక్తులతో రద్దీ నెలకొంది వేలాది మంది భక్తులు దూర ప్రాంతాల నుండి వచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు అమ్మవారికి బోనాలు ఒడి బియ్యం నూతన వస్త్రలు సమర్పించారు. ఆలయ పూజారి శివప్ప, రాజేశ్వర్ శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ ఈవో రంగారావు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీటితో పాటు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాట్లు చేయించారు. ప్రత్యేక కార్యక్రమంలో మాజీ చైర్మన్ లు గోపాల్ రెడ్డి, సాయి గౌడ్, అమర్ సింగ్, చల్లా మల్లేశం, మాజీ ఉపసర్పంచ్ కొండల్ రెడ్డి, నాయకులు తాళ్ల శ్రీకాంత్ రెడ్డి, తాళ్ల విష్ణువర్ధన్ రెడ్డి, తాళ్ల శ్రీనివాస్ రెడ్డి,తాళ్ల మాణిక్య రెడ్డి, ప్రభాకర్ చారి, తీగల శంకర్, కిరణ్ గుప్తా, చల్ల కుమార్, సతీష్ గౌడ్, మధుసూదన్ గౌడ్, ప్రవీణ్ గౌడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ వెంకటరెడ్డి ఆలయ సిబ్బంది అశోక్, రాజు, పాల్గొన్నారు.

# సిద్దిపేట మున్సిపాలిటీలో 'అవినీతి రాజ్యం'



ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి: సిద్దిపేట మున్సిపాలిటీలో అవినీతి రాజ్యం మేలుతుందని పట్టణ 38వ వార్డు కౌన్సిలర్ ధర్మవరపు బ్రహ్మం ఆరోపించారు.ఆదివారం సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 2022లో జరిగిన తెలంగాణ సమైక్యత వజ్రోత్సవాల్లో దాదాపు 7.5 లక్షల రూపాయల అవినీతి జరిగిందని వజ్రోత్సవాలకు జరిగిన ఖర్చు 30 లక్షలని తెలిపి బిల్లులు కలెక్టర్ కార్యాలయానికి అందించగా వారు 7 లక్షల 50 వేలు,15 లక్షలను చెక్కుల రూపంలో అందించారని మిగతా 7 లక్షల 50 వేల రూపాయలను నగదు రూపంలో అందించారని అధికారులు స్వయంగా ఆర్‌టిఐ దరఖాస్తు ద్వారా తెలిపారని అన్నారు.మున్సిపల్ ఎజెండాలో కేవలం రెండు చెక్కులు 22 లక్షల 50 వేలు మాత్రమే చూపించారని మరి నగదు రూపంలో వచ్చిన 7 లక్షల 50 వేల రూపాయలు ఎందుకు చూపెట్టలేదని ప్రశ్నించారు.నగదు రూపంలో ఉన్న డబ్బులు ఎటు వెళ్ళాయని అన్నారు.ఇప్పటికైనా సిద్దిపేట మున్సిపాలిటీ అధికారులపై సిబిఐ విజిలెన్స్‌తో సమగ్ర విచారణ జరిపించి దోషులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.

# విహెచ్‌పి-కమిటీల తో హిందు సంఘాల బలోపేతం



ప్రజాపక్షం/పాపన్నపేట: ప్రతి గ్రామంలో విహెచ్పి, బజరంగ్దళ్, హిందూ వాహిని, దుర్గవాహిని, మాతృ శక్తి సంఘం ఏర్పాటు చేయాలని మెదక్ జిల్లా వి.హెచ్.పి. పాధ్యక్షులు ఏనుగుల ప్రతాప్ పేర్కొన్నారు. ఆదివారం మెదక్ జిల్లా పాపన్నపేట మండలం కుర్తివాడ హనుమాన్ టెంపుల్ వద్ద ఏర్పాటు శారు సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి గ్రామంలో విహెచ్పి కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో ప్రతి ప్రఖండాలు పూర్తిస్థాయి కమిటీలు ఏర్పాటు చేయాలి. ప్రతి ప్రఖండ కమిటీ సభ్యులు నెలకు ఒకసారి జిల్లా సమావేశాలకు హాజరు కావాలని సూచించారు. బజరంగ్ దళ్ కమిటీలు కనీసం వారంలో ఒకరోజు సామూహికంగా హనుమాన్ చాలీసా పాటించాలని జిల్లా ఉపాధ్యక్షులు ప్రతాప్ తెలిపారు. వారంలో ఒకరోజు పిహెచ్పి కమిటీలు సమావేశమై నిర్వహించాలి అని ఆయన తెలిపారు.

# రూ.30వేల నగదు బ్యాగ్ చోరీ

ప్రజాపక్షం/రఘునాథపల్లి: మండల కేంద్రంలోని కురాకుల మమతకు చెందిన పండ్ల దుకాణంలో రూ.30వేల నగదు బ్యాగ్ శుక్రవారం రాత్రి చోరీకి గురయింది. దీనిపై బాధితురాలు మమత తెలిపిన వివరాల ప్రకారం రఘునాథపల్లికి జీవనోపాధి కోసం వచ్చిన మమత పండ్ల వ్యాపారం చేసుకుంటూ పిల్లలను పోషించుకుంటూ జీవనం కొనసాగిస్తుంది. ఈ క్రమంలో ఆరు నెలల క్రితం తన ఆరోగ్యం బాగా లేకపోవడంతో వైద్య ఖర్చులకోసం చేతిలో చిల్లిగవ్వ లేకపోవడంతో మార్వాడి దుకాణంలో బంగారం కుదువపెట్టి రూ.30వేలు తీసుకుంది. ఆ డబ్బుతో ఆసుపత్రిలో చేరి తాను వైద్యం చేయించుకున్నట్లు ఆమె తెలిపారు. కుదువపెట్టిన బంగారం విడిపించడానికి ఓ ప్రైవేట్ ఫైనాన్సర్ వద్ద శుక్రవారం రాత్రి మమత రూ.30వేలు తీసుకుని పైసల బ్యాగును రోజు మాదిరిగా పండ్ల బండిపై పెట్టుకుంది. అప్పటికే ఆ బ్యాగులో తన సొంత డబ్బులు రూ.16వేలు ఉండగా మొత్తం కలిపి రూ.46వేల నగదు బ్యాగులో పెట్టినట్లు బాధితురాలు తెలిపారు. ఇంతలో శుక్రవారం రాత్రి సుమారు 9గంటల ససమయంలో బైక్‌పై వచ్చిన గుర్తు తెలియని వ్యక్తులు అరటిపండ్లు కావాలని చెప్పి అడుగగా ఆమె అరటిపండ్లు ఇచ్చేలోపే డబ్బులతో ఉన్న బ్యాగును తీసుకుని బైక్‌పై ఉడాయించారు. బ్యాగులో రూ.30వేల నగదుతోపాటు, తన సెల్ ఫోన్ సైతం ఉంచినట్లు ఆమె ఆవేదన వ్యక్తం చేస్తూ తెలిపారు.

దీనిపై బాధితురాలు మమత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కంచనపల్లి రూట్‌లో ఏర్పాటుచేసిన సీసీ టీవీ ఫుటేజ్ పరిశీలిస్తున్నట్లు సమాచారం. పోలీసులు చోరీ సొత్తు రికవరీ చేసి న్యాయం చేయాలని ఆమె కోరారు.

# ఘనంగా బాట పోచమ్మ తల్లికి బోనాలు

ప్రజాపక్షం/నిజాంపేట్: నిజాంపేట మండల పరిధిలోని నందిగామ గ్రామంలో ఆదివారం మున్నూరు కాపు పటేల్ బాజా,బుచ్చ వారి అధ్వర్యంలో బైండ్ల రాజుల నృత్య ప్రదర్శనల మధ్య బాట పోచమ్మ తల్లి కి బోనాలు సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆషాఢ మాసం సందర్భంగా బాట పోచమ్మ తల్లికి మున్నూరు కాపు పటేల్ ఆధ్వర్యంలో అమ్మవారికి ధూప దీప నైవేద్యాలతో బోనాలను సమర్పించడం జరిగిందన్నారు. అమ్మవారి కృపతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని పాడిపంటలు సుభిక్షంగా పండాలని కోరుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు కుల సభ్యులు పాల్గొన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

ప్రజాపక్షం/నిజాంపేట్: సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరంగా మారిందని నిజాంపేట మండల కల్వకుంట గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. పార్టీ నాయకుల ఆధ్వర్యంలో చెక్కును అందజేశారు. ఈ మేరకు కల్వకుంట గ్రామానికి చెందిన వడ్ల లక్ష్మీ నరసమ్మకు 44 వేల రూపాయల చెక్కును అందించారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులకు సహకరించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగా రమేష్, ఉపాధ్యక్షులు బొజ్జ భాస్కర్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు మసూద్ అలీ, మోహన్ రెడ్డి, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కుంచన రాజు, వడ్ల శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోనే మంత్రి ఆధ్వర్యంలో ఇందిరమ్మ భవనం ప్రారంభం

ప్రజాపక్షం/రేగోడ్: మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకాంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల కోసం ప్రతి మండలానికి ఒక మోడల్ ఇందిరమ్మ భవనం మంజూరు చేశారు అందులో భాగంగానే ఐదు లక్షల తో మోడల్ ఇందిరమ్మ భవనం నిర్మించారు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతోపాటు పెయింటింగ్ పండ్లు పూర్తి కావడంతో ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉంది ఇందిరమ్మ మోడల్ భవనాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చేతుల మీదుగా త్వరలో నే ప్రారంభించినట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు.

# చోరీ చేసిన బోర్లు రికవరీ..

ప్రజాపక్షం/శివ్వంపేట : చోరికి గురైన రెండు బోర్లు రికవరి చేయడం జరిగిందని పోలీసులు తెలిపారు. ఎస్సై మధుకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మగ్దంపూర్ గ్రామానికి చెందిన కనుకని వరమ్మ, రామచంద్రం అనే వ్యక్తులకు సంబంధించిన బోరు మోటర్లు గుర్తుతెలియని వ్యక్తి ఎత్తుకెళ్లాడని ఫిర్యాదు రావడంతో దర్యాప్తులో భాగంగా అదే గ్రామానికి చెందిన గొల్ల ప్రశాంత్‌ను గుర్తించి అతని నుంచి రెండు బోర్లు మోటర్లు రికవరీ చేయడం జరిగిందని ఎస్సై మధుకర్‌రెడ్డి తెలిపారు.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ప్రజాపక్షం/శివ్వంపేట : చికిత్స పొందుతూ వ్యక్తి మృతిచెందిన ఘటన శివ్వంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై మధుకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని శభాష్‌పల్లి గ్రామానికి నార్సింగి నుంచి ఆనంద్ అనే వ్యక్తి మేస్త్రీ పని చేయడానికి శనివారం వచ్చాడు. దీంతో ప్రమాదవశాత్తు పనిచేస్తుండగా పై నుంచి జారి కిందపడ్డాడు. వెంటనే తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడి నుంచి గాంధీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతిచెందాడు. ఈ విషయమై మృతుడి తండ్రి సిద్దిరాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

# జాబ్‌మేళాలో ఎస్‌బిఐ బ్యాంకులో ఉద్యోగం

ప్రజాపక్షం/శివ్వంపేట : నిరుద్యోగ ఉవతి యువకులకు నర్సాపూర్ నియోజకవర్గంలో మొట్టమొదటిసారి మెగా జాబ్‌మేళా కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ జాబ్‌మేళాలో భాగంగా శివ్వంపేట మండలం కొంతాన్‌పల్లి గ్రామానికి చెందిన కాశనకృష్ణ భార్య కాశన నాగదీపిక ఎస్‌బిఐ బ్యాంకులో ఉద్యోగం దక్కించుకుంది. ఆమెకు సంబంధించిన పత్రాలను నియోజకవర్గ ఇంచార్జ్ ఆవులరాజిరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఏసీఎస్ చైర్మన్ వెంకటరాంరెడ్డి, సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్‌గుప్తా తదితరులు ఉన్నారు.